### గిప్పడే మాట మారిస్తే ప్రజలకేం చేస్తరు



రేగొండ, నవంబర్ 26 : ఎన్నికలకు ముందే మాట మారుస్తున్న కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేత్తరు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తే వారు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు కూడా ఎక్కడ గ్యారంటీ కనిపిస్తలేదు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్‌ను నమ్ముతలేరు. రైతుబంధు విషయంలో వారి మాటల ద్వారా ప్రజలకు ఉన్న కొంచెం నమ్మకం కూడా పోయింది. కేసీఆర్ రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్నడు. కాంగ్రెస్ నాయకులు సీటుకోసం కొట్టుకోవడమే సరిపోతది. ఇక ప్రజలకేం చేస్తరు. మంచి పాలన, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, అన్ని వర్గాల ప్రజలు మంచిగ ఉండాలంటే కేసీఆరే మళ్ల ముఖ్యమంత్రి కావాలె. కాంగ్రెస్ చెప్పే మాటలు, ఇచ్చే హామీలను ప్రజలు నమ్మి వాళ్లకు ఓట్లు వేయరు. ఆ పార్టీ నాయకులను రైతులు చిత్తుగా ఓడిస్తరు. ప్రజలు, రైతులు పూర్తిగా సీఎం కేసీఆర్ వెనుకే ఉంటరు.

*– కానుగంటి శ్రీనివాస్, రైతు నాయకుడు నిజాంపల్లె, గోరికొత్తపల్లి*

## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# ఎవరో ఒకరికేనట!

- భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తారట
- ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్‌రెడ్డి
- ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి‘చెయ్యి’
- ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు
- ఆ పార్టీ హామీలన్నింటిపైనా సందేహం!
- రేవంత్‌ది నోరా.. మోరా అంటూ తిట్టిపోస్తున్న రైతులు

ములుగు/జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : తాము అధికారంలోకి వస్తే రైతులకు అదిచేస్తాం.. ఇది చేస్తాం అని రేవంత్‌రెడ్డి కొడుతున్నదంతా ‘డబ్బా’నేనని తేటతెల్లమైంది. నెలక్రితం ప్రకటించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతులకు రూ.15వేలు ఇస్తామని ఉందని, ఇప్పుడేమో పెట్టుబడి సాయం భూ యజమానికి లేదా కౌలు చేసే రైతుకు మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. ఇంతలోనే మాటమార్చడం ఏమిటని రైతులు, రైతుసంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆయన మాటలతో కాంగ్రెస్ చెప్పేదంతే బూటకమేనని తెలుస్తోందని విమర్శిస్తున్నారు. కౌలు రైతులకు కాకుండా భూ యజమానులకు మాత్రమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తూ వస్తోందని, ఒక వేళ ఎవరైనా కౌలుకు తీసుకుంటే సదరు భూ యజమాని ఆ డబ్బును కౌలు రైతుకు ఇవ్వొచ్చని చెబుతోందని, ఇలా బీఆర్‌ఎస్ స్పష్టమైన నిర్ణయంతో ఉందని, మరి కాంగ్రెస్ ఏస్టాండ్‌పై ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. నిన్నటిదాకా రైతులందరికీ సాయం చేస్తామని చెప్పి ఇప్పుడు భూ యజమానులు లేదంటే కౌలురైతులు ఎవరో ఒకరికి మాత్రమే రైతుబంధు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నారు. రేవంత్‌రెడ్డి మాటలన్నీ అబద్ధాలేనని ఇలా పూటకో మాట మార్చుతున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని తెగేసి చెబుతున్నారు. కాంగ్రెస్ 60ఏండ్ల పాలనలో రైతుల బతుకులు ఆగమయ్యాయని, మళ్లీ ఇప్పుడు రైతులతో రాజకీయం చేస్తే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే రైతులకు కాంగ్రెస్ చేసిన నష్టం చాలని, ఇకపై ఆ పార్టీ మాయమాటలను నమ్మేది లేదని అంటున్నారు. ఎన్నికలు కాకముందే మ్యానిఫెస్టోలో ఉన్న హామీపై మాటమార్చడం కాంగ్రెస్‌కే చెల్లిందని, దీన్నిబట్టి చూస్తే ఆ పార్టీ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని దెప్పిపొడుస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

### ఇగ రైతుబంధు ఇచ్చినట్టే..

ములుగు, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : రైతులను తామే ఆదుకుంటం, మాతోనే వారి సంక్షేమమనే చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పూటకో మాట మాట్లాడుతున్నరు. వారి మ్యానిఫెస్టోలో రైతులు, కౌలు రైతుకు రైతుబంధు ఇస్తమని చెప్పి ఇప్పుడు టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎవలకో ఒకలకు ఇస్తమని చెప్పడం సరికాదు. 2018 కానుంచి భూమి ఉన్న వారికి పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు బంధు పథకం ఇట్లనే మంచిగ ఉన్నది. కౌలు చేసే వాళ్లకంటే భూమిని నమ్ముకొని సొంతంగా వ్యవసాయం చేసే వారే ఎక్కువగా ఉంటారు. పెట్టుబడి సాయం అదునుకు అందుతేనే బాగుంటుంది. నా ఊహ తెలిసిన కానుంచి వ్యవసాయం చేస్తున్నాను. అప్పట్లో ఇంత సౌలతు లేదు. పొలానికి నీరు పారియ్యాలంటే గోసపడేది. మోట కొట్టేంది. కరెంటే ఉండేది కాదు. తెలంగాణ వచ్చినంక కరెంట్ కష్టాలు తప్పినయ్. ఇప్పుడు 24గంటల కరెంట్ ఇవ్వడం వల్ల పొలానికి సరిపడా నీరు అందుతున్నది. ఈ 3గంటల కరెంట్, 5గంటల కరెంట్‌తో పంటలు చేతికి రానేరావు. కౌలు రైతులకు రైతు బంధు ఇస్తే యజమానికి ఇయ్యం. యజమానికి ఇస్తే కౌలు రైతుకు రైతు బంధు ఇవ్వమని రేవంత్‌రెడ్డి అనుడు మంచి పద్ధతి కాదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్నదే మంచిగున్నది. కాంగ్రెసోళ్లు మోసపూరితంగా హామీలుస్తున్నరని రేవంత్ రెడి మాటలతోనే అర్థమైంది. కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలేదు. రైతుల కష్టాలు చూసి మేలు చేసేళ్లకే మా మద్దతు ఉంటది.

*– ఆలోతు సంక్రు, జీవంతరావుపల్లి, ములుగు మండలం*





### దగాకోరు కాంగ్రెస్

కృష్ణకాలనీ, నవంబర్ 26 : కాంగ్రేసోళ్లు ఆది నుంచి రైతులను మోసం చేస్తూనే ఉన్నరు. అన్నదాతలు బాగుపడితే వారు ఓవర్వలేరు. రేవంత్‌రెడ్డి రైతుబంధును కౌలుదారుకు ఇస్తే పట్టాదారు ఇవ్వం, పట్టాదారుకు ఇస్తే కౌలుదారకు ఇవ్వమని చెప్పడం సిగ్గు చేటు. వ్యవసాయం గురించి తెల్వనోడు ఇలానే మాట్లాడుతడు. మ్యానిఫెస్టోలో రైతు బంధు పట్టాదారుతో పాటు కౌలుదారుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి ఇస్తామని చెప్పి, ఎన్నికలు పూర్తికాక ముందే మాట మార్చిండు. ఇదినమ్మి ఓట్లేస్తే మోసపోవాల్సి వచ్చేది. పట్టాదారులతో పాటు కౌలుదారుకు కూడా రైతుబంధు ఇవ్వాలి. రేవంత్‌రెడ్డి రైతుల మధ్య చిచ్చు పెట్టే మాటలు మాట్లాడితే సరైన బుద్ధిచెప్తాం. రైతులను మొసం చేయడానికి కాంగ్రేసోళ్లు దొంగ హామీలు ఇస్తున్నారు. రైతులెవరూ వారి మాటలు నమ్మొద్దు. కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలే.

**– పిల్లి వేణు యాదవ్, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**



### రేవంత్‌వి దమాక్ లేని మాటలు

మల్హార్,నవంబర్,26 : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది ఒక్కటి. ఇప్పుడు చెబుతున్నది మారొకటి. ఇదేం పద్ధతి రేవంత్‌రెడ్డి. రైతు బరోసా కింద కౌలు రైతులకు రూ. 15 వేలు, కూలీలకు 12వేలు ఇస్తాన్నరు. ఇప్పుడు రైతులకు ఇస్తే, కౌలు రైతులకు లేదు. కౌలు రైతులకు ఇస్తే రైతులకు లేదంటున్నరు. రైతుకు ఏడాదికి రూ.15 వేలా, ఎకరానికి రూ.15 వేలా అర్థం కావడం లేదు. కౌలు రైతుకు రైతు భరోసా చేస్తే అసలు రైతుకు సాయం అందుతుందా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. కౌలు రైతులకు సాయం చేస్తే భూ యాజమానికి ఎలాంటి ఆర్థిక సాయం ఇవ్వమంటున్నారు. అంటే రైతులను కౌలు రైతులనుమోసం చేసేందుకు కుట్రను ముందుగానే చెప్పాడు. రైతుల ఇప్పటికైనా ఆర్థం చేసుకోలె. 3 గంటల కరెంటు అంటున్నాడు, 10 హెచ్‌పీ మోటర్ అంటున్నాడు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగహన ఉందా? ఉంటే గిట్ల ఎట్లా మాట్లాడుతడు. ఆయనకు అసలు మతి ఉందా? లేదా ? రైతులతో ఆటలాడుకుందామనుకుంటే వారే తగిన బుద్ధిచెప్తారు.

*– దేవర్నేని రాజేశ్వర్‌రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్, తాడిచర్ల*

### మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలి

వాజేడు, నవంబర్ 26 : నాడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం మోటర్ వద్ద కాపలా ఉండేది. ఇప్పటి ప్రభుత్వంలో ఆ బాధలు తొలిగిపోయినయ్. 24 గంటల కరెంట్‌తో చక్కగా పంటలు సాగుచేసుకుంటున్నం. ఉచిత విద్యుత్, రైతుబంధు ఇచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలి. సీఎంగా కేసీఆర్ కావాలి. కాంగ్రెస్ హయాంలో లో వోల్టేజీ, తరచూ వచ్చి పోయే కరెంట్‌తో మస్తు ఇబ్బందులు పడ్డం. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోయేవి. వాటి బాగు చేయించేందుకు మేమే పైసలేసుకునేటోళ్లం. ఎవుసం గురించి తెల్వకుండా రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్టు మాట్లాడి రైతులను ఆగం చేస్తుండు. కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతరు? ఎవరు ఓటేస్తారు? 10 హెచ్‌పీ మోటరు నడి పే రైతులు ఉన్నరా? ఇచ్చిన మూడు గంటల కరెంట్‌కు 10 హెచ్‌పీ మోటర్లు ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్‌పేలిపోతది. కాంగ్రెస్‌కు ఓటేస్తే మన బతుకులు చీకటైతయి. రైతులను ఆగం చేసేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నడు. మళ్లీ పాత రోజులొస్తయ్.

*– దంతూలూరి చిట్టి తిరుపతిరాజు, రైతు, వాజేడు.*

